# ఎవరు మనిషి?

## - కొండవలస శ్రీనివాసరావు

**ఉదయం పది గంటలయింది. మద్రాసు, హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ వచ్చి నౌపడా జంక్షన్‌లో ఆగింది.**

పట్టు కదిపితే విజృంభించే తేనెటీగల్లా ట్రైన్ ఎక్కేవారు, దిగేవారితో మహా సందడిగా ఉంది

"చాయేయ్ చా .!"

"కాఫీ వేడి వేడి కాఫీ "

"పాన్, బీడీ, చుట్టా, సిగరెట్ , "

వివిధ అమ్మకాలతో ప్లాట్ ఫారం హోరెత్తిపోతోంది

"టిక్ టిక్ , టిక్ " శబ్దం చేసుకుంటూ కర్ర కాలు సహాయంతో కుంటు కుంటూ టూ టైర్ కంపార్టుమెంటు దగ్గరకు నడిచాడు అగ్బరు

"ధర్మం చేయండి బాబూ పైసా దేదో బాబూ " అంటూ విండో పై చేతులాన్ని ప్రయాణీకులను యాచిస్తున్నాడు అగ్బర్

ఒకతను పది పైసల బిళ్ల అగ్బరు చేతిలో వేసాడు

"షుక్రియా సాబ్ " అంటూ మరో ముసలావిడ ముందు చేయిచాపాడు అగ్బరు

ముసలావిడ వణకుతున్న చేతులతో అగ్బరు చేతిలో పావులా కాసు రాల్చింది

"జీతేరహోమా " అంటూ పావలా కాసు కళ్లకద్దుకుని జేబులో వేసాడు అగ్బరు

మరికొంచెం కుంటుకుంటూ "ఫస్టుక్లాస్ కూపే" దగ్గరకు వెళ్లాడు అగ్బర్

"ధర్మం చేయండి బాబూ కుంటోడిని " కంపార్టుమెంటు విండో దగ్గర కూర్చున్న సూటువాలా కేసి అడిగాడు అగ్బరు

"మీ భార్యా బిడ్డల పుణ్యాం ధర్మంచేయండి సాబ్ " తిరిగి అడిగాడు అగ్బర్

"రైల్వే స్టేషన్స్‌లో కూడా ముష్టివాళ్లే, ఈ దేశం ముష్టి వాళ్ల రాజ్యంలా ఉంది." అంది సూటువాలా భార్య కాబోలు అతనికి ఎదురుగా సీట్లో కూర్చుంది.

ఆరేళ్ళ కొడుకుకు ఏదో తినిపిస్తోంది..

భార్య మాటపై "ఛోరా... ఛో...." అన్నాడా సూటువాలా.

చూడ్డానికి చాలా షరానాగా ఉన్నాడు. ఫుల్ సూట్‌లో టైకట్టాడు

ఏదో ఆఫీసర్‌లా ఉన్నాడు

ఇక్కడ కూడా అగ్బరు మీద ఆపీసర్ హోదా చెలాయిస్తున్నాడు

అగ్బరు నిరసనగా సూటువాలా ముఖంలోకి చూశాడు

అంతే

సూటువాలాను ఎప్పుడో చూసినట్లనిపించింది

అగ్బరు తీక్షణంగా మరో సారి ఆ పెద్దమనిషి కేసి చూశాడు

అవును అతడే ఇతడు సందేహం లేదు ఆ గడ్డం క్రింద పుట్టుమచ్చ వంటి చిన్న మినపగింజంత కాయ, కళ్లకు రిమ్‌లెస్ అద్దాలు

ఆనాటి మనిషిని గుర్తించడానికి అవే సాక్షిగా నిలిచాయి

అలా అనుకోగానే ఆ సూటు వాలా గూర్చి పూర్తిగా జ్ఞాపకం వచ్చింది అగ్బరుకు

అలా జ్ఞాపకం తెచ్చుకున్న అగ్బరుకు సూటువాలా పై ఎనలేని కోపం వచ్చింది కానీ, అంతలోనే కోపాన్ని బలవంతంగా తమాయించుకొన్నాడు

తనీనాటి అవిటి తనానికి ఈ పెద్దమనిషే కారణం అలా అంచలంచెలుగా జ్ఞాపకం వస్తూంది అగ్బరుకు

★ ★ ★ ★ ★ ★

అగా అబ్బాస్, హసీనాలకు ఒకే ఒక్క కొడుకు అగ్బరు ! అగ్బరంతటి పేరు ప్రతిష్టలు పొందాలని కాబోలు పాపం ఆ తల్లిదండ్రులు తన కుమారునికి అగ్బరు అని పేరు పెట్టుకున్నారు అగ్బరు చక్రవర్తి అంత గొప్పవాడు కాలేకపోయినా అతని విశాల హృదయం ఈ అగ్బరుకు ఇచ్చాడా బగవంతుడు

అగ్బరు ఈ స్టేషన్‌లోనే 'చాయ్'అమ్ముకొని బ్రతికేవాడు అంతకుముందు గుణపూర్‌లో పండా హోటల్‌లో పని చేసేవాడు

అబ్బాస్ హసీనాలు వంశధార వరదల్లో కొట్టుకుపోగా అనాధగా మిగిలాడు అగ్బరు అనాద అగ్బరును పండా హోటల్లో చేర్పించి బ్రతకమన్నారు ఆ ఊరి సహృదయులు

అలా పండా హోటల్లో నాలుగేళ్లు పని చేశాడు అగ్బరి

ఒకనాడు అగ్బరుపై యజమాని దొంగతనం అంటగట్టాడు. అది భరించలేని అగ్బరు వంశధారా నది ఒడ్డుకు వెళ్లి తనను కూడా తన తలిదండ్రుల దగ్గరికి తీసుకు పొమ్మని నదీమ తల్లితో చెప్పుకున్నాడు

అప్పుడే ఆ దిశగా వస్తున్న రైల్వే డ్రైవరు కాళీదాసు అగ్బరు పరిస్థితి గ్రహించి తనతో యింటికి తీసుకు వెళ్లాడు ఆ రాత్రి ఎంతో నచ్చజెప్పి మరుసటి రోజు ఉదయం తనతో నౌపడా తెచ్చి అక్కడ స్టేషన్‌లో 'చాయ్' అమ్ముకునేందుకు కుదిర్చాడు

అలా రెండేళ్లు గడిచింది

ఆవేళ హౌరా మద్రాస్ మెయిల్ వచ్చి ప్లాటుఫారం మీద ఆగింది

నేల ఈనినట్లు రకరకాల ప్రయాణీకులతో ప్లాటుఫారం సందడిగా ఉంది వివిధ జాతి మతాలకు కూడలి అయిన భారత దేశానికి గుర్తులా ఉందా ప్లాట్‌ఫారం

"చాయ్ " అంటూ ట్రైన్ ఈ చివర నుండి బయలుదేరాడు అగ్బరు

"ఏయ్ చా ఇలారా "

ఫస్టుక్లాసు కంపార్టు మెంటు నుండి పిలిచాడొక పెద్దమనిషి

గోల్డెన్ రిమ్ లెస్ గ్లాసెస్, ఫుల్ సూటులో ఉన్నాడా పెద్దమనిషి

గాభరాగా అగ్బరు 'టీ' కెటిల్ నుండి కప్పులో పోసి అందించాడా పెద్ద మనిషికి

"మరో కప్పు ఇయ్యి " అన్నాడా పెద్ద మనిషి

మరో కప్పు టీ ఇచ్చేంతలో ట్రైన్ కదలటానికి గార్డు విజిల్ ఊదాడు

ట్రైన్ భారంగా బయలు దేరింది

"బాబూ డబ్బులు, కప్పు !" అడిగాడు అగ్బర్

"ఎంత. ?" అడిగాడా పెద్ద మనిషి.

"అర్ధ రూపాయి..." అన్నాడు అగ్బరు కదల్తుతున్న ట్రైన్‌తో పాటు గబగబా నడుస్తూ.

సూటు వాలా ఖాళీ కప్పు అందించి–

"చిల్లర ఇయ్యి. " అంటూ రెండు రూపాయల నోటు చూపించాడు అగ్బరుకు

ట్రైనెప్పుడు అందుకుంది

అగ్గురు ట్రైన్ వెంట పరుగిడుతూ రూపాయిస్సుర తీసి సూటు వాలా కందించి అతడచ్చె రెండు రూపాయల నోటు అందుకోబోయాడు కాని కాలు జారి తూలాడు.

కదలుతున్న ట్రైను, ఫ్లాటుపారం మధ్యలో అగ్గురు కుడికాలు ఇరుక్కుంది

అక్కడే ఉన్న లైసెన్స్ కూలీ యాదగిరి చటుప్పుగా అగ్గురును ఎత్తుకున్నాడు ట్రైన క్రిందకు జారిపడి పోకుండా

అయినా మోకాలు వరకూ తెగిపోయింది అక్కురుకు


రక్తపు మడుగులో అలానే యాదగిరిపై సొమ్మసిల్లి పోయాడు అగ్గురు

ట్రైన్ కీచ్ .. మంటూ ఆగింది

కానీ, అప్పటికే అరగంట లేటయిందని గార్డు, స్టేషన్ మాష్టరు మాట్లాడు కొన్న తరువాత ట్రైన్ తిరిగి బయలుదేరి వెళ్ళిపోయింది

తరువాత అగ్గురు రైల్వే ఆసుపత్రిలో కోలుకున్నాడు కానీ మోకాలు వరకూ అగ్గురు కుడికాలు లేనివాడయ్యాడు

దీనంతకూ కారణమైన సూటు వాలా సీటు కదలకుండా ఆ నాడు అలానే ట్రైన్‌లో వెళ్ళిపోయాడు.



తిరిగి నాలుగేళ్లకు ఆ సూటువాలా ఇలా తారసపడ్డం దైవ ఘటన.

★ ★ ★ ★ ★ ★

జ్ఞాపకాల పొరల నుండి తేరుకున్న అగ్గురు తిరిగి ఆ పెద్దమనిషికై చూశారు:

కానీ, ఆ పెద్ద మనిషి సీటు నుండి లేచి కంపార్టు మెంటు ఎంట్రన్స్ దగ్గర తన కొడుకుతో నిలబడి రిలాక్సవుతున్నాడు.

ఇంతలో ట్రైన్ కదలటాని కన్నట్టు గార్డు విజిల్ ఊదాడు.

ప్లాట్‌ఫారం బ్రద్దలయ్యేలా 'భోం...' అని అరుస్తూ ట్రైన్ బయలు దేరింది.

ట్రైన్ కూతతో పాటు "అమ్మా. .." అనే పిల్లవాని కేక వినిపించింది.

ట్రైన్ నుండి తూలి పడబోయిన కుర్రాడిని ఒడిసి పట్టుకుని తన వైపు లాక్కుని గుండెకు హత్తుకున్నాడు అగ్గుర్

"ఒక్క తృటిలో కుర్రాడు ట్రైన్ క్రింద పడి ప్రాణాలు పోయేవే అగ్గురు రక్షించాడు ఆ కుర్రాడి పాలిట అగ్గురు దేవుడే అయ్యాడు... " అన్నాడు లైసెన్స్ కూలీ మరియదాసు

సూటు వాలా గతుక్కుపడి ఆతృతగా కదలుతున్న ట్రైన్ చైన్ పట్టి లాగేడు

ట్రైన్ ఔటర్ సిగ్నల్ వద్ద 'కీచ్' మంటూ ఆగింది.'

గార్డు డ్రైవరూ ట్రైన్ దిగి ఏం జరిగింది అనే ఆతృతతో స్పాటు వద్దకు వచ్చారు

"పిల్లల్ని ఇట్లా అశ్రద్ధగా ఎంట్రన్స్‌లో వదిలేస్తారీ తల్లిదండ్రులు . " అన్నాడు స్టేషన్ మాష్టరు .

గాభరాగా ట్రైన్ దిగిన సూటువాలా, అతని భార్యా ప్లాటుఫారం పై గుమిగూడిన జనం వద్దకు వచ్చారు.

తండ్రిని చూసిన కుర్రాడు "డాడీ " అంటూ ఆతృతగా చేయి చాపాడు.

అగ్గురు ఒడి నుండి కుర్రాడిని తీసుకొని సూటు వాలా గుండెకు హత్తుకున్నాడు.

## ఎవరు మనిషి?

"ఇలాగేనటండీ పిల్లల్ని అశ్రద్ధ చేయటం... అగ్గురు సమయానికి ఉండబట్టి సరిపోయింది. లేకపోతే మీ కుర్రాడు ట్రైన్ క్రిందపడి చనిపోయేవాడే. " అన్నాడు మరియదాసు.

కుమారుని గుండెలకు హత్తుకున్న సూటువాలాకు నోట నుండి మాటరాక దోషిలా అగ్గురు వంక అలా చూస్తున్నాడు.

"ఏవండీ . ఇందాక మనం కసురుకున్న కుంటివాడేనండీ మన బాబును రక్షించాడు." అంది సూటువాలాతో అతని భార్య.

భార్య మాటలేవీ చెవికెక్కలేదు సూటువాలాకు.

చెవుల వెంబడి హోరు...

మనసులో గిల్టీనెస్ జోరు

ఎదురుగా అగ్గురు రూపం

సూటువాలాకు మైకం కమ్మినట్టయింది .

"ఏవండీ... కుంటోడికి ఏమైనా డబ్బులు ఇవ్వండీ...!" అంది భర్తతో

భార్య మాటతో ఈ లోకంలోకి వచ్చాడు సూటువాలా

"మన బాబు ప్రాణాలకు ఎంతని ధరకట్టివ్వాలి?"

సూటువాలా భార్యను అడగాలనుకున్నాడు. కానీ ఒక్క మాట బైటకు రాలేదు

"ఏమిటండీ ఇంకా ఆలోచిస్తున్నారు? ఏమైనా డబ్బు ఇవ్వండీ కుంటోడికి..."

తిరిగి తొందరపెట్టింది సూటువాలా భార్య.

భార్య మాటలకు యాంత్రికంగా పర్సునుండి వంద రూపాయల నోటుతీసి అగ్గురుకు ఇవ్వబోయాడు సూటువాలా

"కొద్ది క్షణాల క్రితం పదిపైసలు ధర్మం చేయటానికి ఇష్టపడని పెద్దమనిషి తన కుమారుని ప్రాణాలు కాపాడినందుకు వంద రూపాయల నోటు ఇస్తున్నాడు.." మనసులో అనుకుని చిన్నగా నవ్వుకున్నాడు అగ్గురు.

"ఫరవాలేదు తీసుకో అబ్బీ...! మా బాబు ప్రాణాలు కాపాడావు..." అంది సూటువాలా భార్య.

"కొన్ని క్షణాల క్రితం తనను చీదరించుకున్న ఈమె తన మానవత్వాన్ని రూపాయలతో వెలకడుతోంది. మానవత్వమనేది కొనడానికి దొరకదని పాపం ఈవిడకు తెలీదు కాబోలు..." మనసులో అనుకున్నాడు అగ్గురు.

"ఈ వంద రూపాయలు నేనేం చేసుకుంటాను సార్... నాకు కావలసింది పూటగడవటానికి ఐదు, పదిపైసల ధర్మం మాత్రమే... మీ అబ్బాయిని రక్షించడం నా ధర్మం, మనం మనుషులం సార్...! మనిషనేవాడు కార్పణ్యంతో కళ్లు మూసుకొనక మానవత్వంతో మనిషిగా బ్రతకాలి. ఆ క్షణంలో మనిషిగా నాలో ఉన్న మానవత్వమే మీ బాబును కాపాడింది". అన్నాడు అగ్గుర్.

"అగ్గురు డబ్బుకు కక్కుర్తిపడే మనిషి కాదంతయ్యగారూ... ఆడు చాలా మంచి నిఖార్సయిన మనిషి. ఆడు ఇక్కడే 'టీ' అమ్ముకునేవాడు. కానీ నాలుగు సంవత్సరాల క్రితం మీలాంటి బడాబాబుకి 'టీ' అందించి డబ్బులు ఇవ్వక అతని నిర్లక్ష్యానికి గురై ఈ కాలుపోగొట్టుకొని కుంటోడయ్యాడు ఆనాడు ఇలాగే మీ అబ్బాయిలాగే ట్రైన్ క్రిందపడవలసిందే. కానీ ఈనాడు ఈ అగ్గురు మీ బాబును కాపాడినట్లే ఆనాడు అగ్గురును ఏసుప్రభువు కాపాడాడు బాబూ... అప్పటినుండి ఈ ప్లాటుఫారం మీద ఐదు, పదిపైసలు అడుక్కుంటూ తనకు చేతనయిన సహాయం చేస్తూ బ్రతుకుతున్నాడు బాబూ..." చెప్పాడు మరియదాసు.

అగ్గురు మానవత్వానికి సూటువాలా అతని భార్యా శిలా ప్రతిమలా అయ్యారు.

అంతలో ట్రైనుకూతతో బయలుదేరింది.

అగ్గురు మనుషుల్లో దేవుడు. అతని మానవత్వం ముందు తను అత్యంత క్షుద్రజీవిలా ఫీలయ్యాడు సూటువాలా

"ఏవండీ బండి బయలుదేరుతోంది. పదండీ" అన్న భార్య మాటతో యాంత్రికంగా భార్యాబిడ్డలతో ట్రైన్ ఎక్కాడు సూటువాలా.

"ఆనాడు నామూలంగా అవిటివాడైన అగ్గురుపై ఏమాత్రం మానవత్వం చూపించలేక పోయాను. అటువంటివాడు తిరిగి నాబాబు ప్రాణాలు కాపాడేడు .." నెర్వస్‌గా ఫీలయ్యాడు సూటువాలా.

"ఒరులేయవి యొనరించిన నరవర " అనే భారతపద్యం మనసులో మెదలింది సూటువాలాకు. తనకు అపకారం చేసినప్పటికీ మానవత్వంతో తిరిగి అతనికే ఉపకారం చేసే గుణంకల అగ్గురు మనసుకు జోహార్లర్పించాడు సూటువాలా.

"మనం మనుషులం. మానవత్వం ఉన్న మనుషులుగానే మసలాలి ."

అగ్గురు మాటలే సూటువాలా చెవిలో గింగిర్లు కొడుతున్నాయి.

"అల్లాహో. . అగ్గురు. ." అంటూ వెళ్లిపోతున్న ట్రైన్‌వంక చూస్తూ నిలుచుండిపోయాడు అగ్గురు. ●

